లక్షెట్టిపేట : జెండా ఆవిష్కరణలో నాయకులు

కెరమెరి : జోడేఘాట్‌లోని కుమ్రం భీం సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఆదివాసులు

హాజీపూర్ : జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బెటాలియన్ కమాండెంట్ వెంకట్రాములు

తాండూర్ : ఐబీలో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి

మందమర్రి : టీబీజీకేఎస్ కార్యాలయం ఎదుట డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్

రెబ్బెన : కేక్ కట్ చేస్తున్న జీఎం విజయభాస్కర్ రెడ్డి

మంచిర్యాల అర్బన్ : జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ కమిషనర్ శివాజీ

ఘనంగా ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వివిధ పార్టీలు, కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఆయా చోట్ల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులు జెండా వందనం చేశారు. ర్యాలీలు తీశారు.

జన్నారం : జాతీయ జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి

అసిఫాబాద్ టౌన్, జూన్ 2 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవనం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కోవ లక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. అమరవీరులకు నివాళులర్పించారు. అంతకుముందు బస్టాండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి, కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేశారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులను తెలంగాణ ప్రజానీకం ప్రతి నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచిందని గుర్తుచేశారు. సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, మాజీ జడ్పీటీసీ కోవ అరుణ, పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్ మార్సుకోల సరస్వతి, నాయకులు పోచయ్య, సలాం, సాజిద్, రవి, నిసార్, కాసీం, అన్సార్, హైమద్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్, జూన్ 2 : మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు.. తన నివాసం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేశారు. అక్కడి నుంచి బైపాస్‌రోడ్డులోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని అమరవీరులకు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ ప్ల కార్డులతో బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశాయి. కేసీఆర్ పాలనలోనే పదేండ్లు తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉండేవారని దివార్‌రావు పేర్కొన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేశ్, సాగి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, నాయకులు సందెల వెంకటేశ్, ఎర్రం తిరుపతి, మొగిలి శ్రీనివాస్, శ్రీరాముల మల్లేశ్, చంద్రశేఖర్ హండే, శ్రీపతివాసు, పడాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : ఠాగూర్ స్టేడియం నుంచి రన్ నిర్వహిస్తున్న జీఎం దేవేందర్, అధికారులు

మందమర్రి రూరల్ : మందమర్రి కేజీబీవీలో..

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మరిచిన అధికారులు..

గడిచిన పదేళ్లలో ప్రతీ ఆవిర్భావం రోజున మంచిర్యాలలోని తెలంగాణ తల్లి విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేయడం ఆనవాయితీగా వస్తున్నది. కానీ, సోమవారం జరిగిన వేడుకల్లో మంచిర్యాలలోని బైపాస్‌రోడ్డులో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేయడాన్ని అధికారులు, పాలకులు మరిచిపోయారు. మున్సిపల్ కార్పొరేషన్ పరంగా ఇక్కడ తెలంగాణ తల్లివిగ్రహానికి అలంకరణ చేసి, వేడుకలకు సిద్ధంగా ఉంచినప్పటికీ అటు అధికారులుగానీ, పాలకులు గానీ కనీసం పూలమాలలు వేయలేదు. ఈ విషయంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చింది. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ తల్లికి పూలదండ వేసే కార్యక్రమం ఆనవాయితీగా వస్తున్నదని, అది ప్రభుత్వ పాలసీ అని, ఇక్కడి అధికారులు విస్మరించారని మండిపడ్డారు. అధికారుల నిరక్ష్యానికి నిదర్శనమని, అధికారులు యావత్ ప్రజనీకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

సీసీసీ నస్పూర్, జూన్ 2 : నస్పూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో దుర్గం చిన్నయ్యతో కలిసి నడిపెల్లి దివాకర్‌రావు జాతీయ జెండా ఎగురవేశారు. అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శాంతియుత మార్గంలో స్వరాష్ట్ర సాధనకు కేసీఆర్ చేసిన కృషి యావత్ తెలంగాణను ఏకం చేసిందన్నారు. వచ్చిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు చిత్తశుద్ధితో అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దినట్లు గుర్తుచేశారు. స్వర్ణయుగంలా కేసీఆర్ పాలన కొనసాగించారని, ప్రజలంతా మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని వివరించారు. కాంగ్రెస్ మోసపూర్తి హామీలపై బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టాయి. నాయకులు డాక్టర్ రాజారమేశ్, గోగుల రవీందర్‌రెడ్డి, మేరుగు పవన్, బేర సత్యనారాయణ, గర్శె రామస్వామి, పానుగంటి సత్తయ్య, బడికెల సంపత్‌కుమార్, కుర్మిళ్ల అన్నపూర్ణ, ముస్త్యాల శ్రీదేవి, పంబాల గంగా, హైమద్, తదితరులు పాల్గొన్నారు. అలాగే నస్పూర్‌కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి దివాకర్‌రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలేసి, నివాళులర్పించారు. అలాగే నస్పూర్‌కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద కేంద్ర ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు.

బెల్లంపల్లి, జూన్ 2 : పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, టీబీజీకేఎస్ కార్యాలయం ఎదుట జెండాను ఎగురవేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, అనుముల సత్యనారాయణ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్, యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్, నాయకులు దుగుట శ్రీనివాస్, కుమారస్వామి, వీరస్వామి, సుందర్ రావు, కాంపల్లి రాజన్న, మద్దెల గోపి, ఆసాది మధు, గద్దల ధర్మేందర్, మచ్చ రాజేశ్, తాళ్లపల్లి మల్లయ్య, గుమ్మడి కృష్ణంరాజు పాల్గొన్నారు. మందమర్రి ఏరియాలోని శాంతిఖని గని ఆవరణలో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు రాజనాల రమేశ్ నిర్వహించారు. జన హిత సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 40 అడుగుల జాతీయ పతాకాన్ని వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య ఆవిష్కరించారు. శాంతిఖని గని ఆవరణలో మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా జెండా ఎగురవేశారు.

మంచిర్యాల అర్బన్, జూన్ 2 : మంచిర్యాల జిల్లా జిల్లా అదనపు న్యాయమూర్తి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్, అటవీ శాఖ అధికారి కార్యాలయంలో కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, కవ్వాల్ ఫీల్డ్ డైరెక్టర్ ఎస్ శాంతరాం, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ శివాజీ, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్సీ గంగాధర్, డీసీపీ కార్యాలయంలో డీసీపీ ఎగ్గడి భాస్కర్, ఎక్సైజ్ కార్యాయంలో సీఐ గురువయ్య, జిల్లా రవాణ శాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి డీటీవో సంతోష్ కుమార్ జెండాలు ఎగురవేశారు.

చెన్నూర్, జూన్ 2 : చెన్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు.

కౌటాల తహసీల్ కార్యాలయంలో..

పార్టీ నియోజకవర్గ నాయకుడు రాజా రమేశ్, మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, కోటపల్లి సింగిల్ విండో చైర్మన్ సాంబాగౌడ్, మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, మాజీ కౌన్సిలర్ రేవెల్లి మహేశ్, నాయకులు జడల మల్లేశ్, నెన్నెల భీమయ్య, ధరణి రవీందర్, ఈర్ల మల్లికార్జున్ యాదవ్, బోగె భారతి పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, జూన్ 2 : కాగజ్‌నగర్ పట్టణంలోని తాండూర్ : ఐబీలో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి తెలంగాణ తల్లి చౌరస్తా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాసంలో నాయకులు జెండా ఎగురవేశారు. నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే హాజీపూర్, జన్నారం, చెన్నూర్, కెరమెరి, కౌటాల, లక్షెట్టిపేట, వేమనపల్లి, కాసిపేట, జైపూర్, తాండూర్, కోటపల్లి, మందమర్రి, దహెగాం, బెజ్జూర్, కన్నెపల్లి, రెబ్బెన, దండేపల్లి, రామకృష్ణాపూర్, తిర్యాణి, పెంచికల్‌పేట్ మండలాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పార్టీల కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు.

జాతీయ జెండాకు అవమానం..

కౌటాల, జూన్ 2 : వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగింది. కౌటాల గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో ఏపీఎం ముత్తేశ్వర్ తలకిందులుగా ఎగురవేశారు. కనీసం తప్పుగా ఎగురవేసామనే ఆలోచన లేకుండా, జాతీయ గీతం ఆలాపించారు. ఐదు నిమిషాల తర్వాత గుర్తించి, కిందికి దింపి, మళ్లీ ఎగురవేశారు. ఏపీఎంపై చట్టపరమైన చర్యలు

జైపూర్ : ఎన్టీపీపీలో 10కే రన్‌లో ఈడీ చిరంజీవి, జీఎం శ్రీనివాస్, అధికారులు

తీసుకోవాలని మండలవాసులు డిమాండ్ చేస్తున్నారు.

అలాగే మండల కేంద్రంలోని సదాశివపేట ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం ఆనంద్ రావు జాతీయ జెండాను ఉదయం ఎగురవేశారు. కానీ, సాయంత్రం 6 గంటల్లోగా తీయాలనే విషయాన్నే మర్చిపోయి, రాత్రి 9 అయినా తీయలేదు. స్థానిక యువకులు హెచ్ఎంకు సమాచారం ఇచ్చినా, తమకేమి పట్టనట్లు మాట్లాడినట్లు తెలిపారు.

గనులు, డిపార్ట్‌మెంట్లపై..

శ్రీరాంపూర్/కాసిపేట/మందమర్రి/రామకృష్ణాపూర్/జైపూర్/రెబ్బెన, జూన్ 2 : శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఆఫీస్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి జీఎం శ్రీనివాస్ పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి, నివాళులర్పించి, జెండా ఎగురవేశారు. అలాగే ఆర్కే 6, ఆర్కే 7, ఎస్సార్పీ 3, ఆర్కే న్యూటెక్ గనులపై అధికారులు, నాయకులు వేడుకలు నిర్వహించారు. అలాగే ప్రగతి స్టేడియంలో రాత్రి సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన వేడుకల్లో జీఎం ఎం

మందమర్రిలో ఉత్తమ కార్మిక దంపతులను సన్మానిస్తున్న జీఎం దేవేందర్

శ్రీనివాస్ వివిధ స్టాళ్లను ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, బెలూన్లు ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. కాసిపేట 2 గనిపై టీబీజీకేఎస్ నాయకుడు ప్రతాప్ సారంగపాణి జెండా ఎగురవేశారు. మందమర్రిలోని సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించిన వేడుకల్లో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌తో కలిసి జీఎం దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉత్తమ కార్మికులను సన్మానించారు. మార్కెట్ ఏరియాలోని టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఏరియా జీఎం కార్యాలయం వద్ద జీఎం మనోహర్ జాతీయ జెండా ఎగురవేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్‌సార్ చిత్రపటానికి జీఎం దేవేందర్ పూలమాలలు వేశారు. జాతీయ జెండా ఎగురవేశారు. స్టేడియం నుంచి టార్చ్‌తో రామాలయం సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. జైపూర్‌లోని సింగరేణి ఎన్టీపీపీలో ఈడీ చిరంజీవి జెండా ఆవిష్కరించగా, ఉదయం 7 గంటలకు అధికారులు, ఉద్యోగులు 10కే రన్ నిర్వహించారు. ఇందారం ఓసీపీపై

కాసిపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద..

ప్రాజెక్టు అధికారి ఏవీరెడ్డి కేక్ కట్ చేశారు. ఎన్టీపీపీలో చీఫ్ ఆఫ్ ఓఅండ్‌ఎం జైన్‌సింగ్, జీఎం శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు. రెబ్బెనలోని గోలేటి జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డి జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ముందుగా తెలంగాణ రన్ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. సాయంత్రం గోలేటి భీమన్న క్రీడా మైదానంలో ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. కైరగూడ ఓసీపీలో ప్రాజెక్టు అధికారి నరేందర్ జెండా ఆవిష్కరించారు.

వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో..

కోటపల్లి ఎంపీడీవో కార్యాలయంలో..

బెజ్జూర్ తహసీల్ కార్యాలయంలో..

పెంచికల్‌పేట్ తహసీల్ కార్యాలయంలో..


మంచిర్యాల అర్బన్ : జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే పీఎస్ఆర్

కాగజ్‌నగర్‌లో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

2007-08 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

దండేపల్లి, జూన్ 2 : దండేపల్లి జడ్పీ బాలికల హైస్కూల్ 2007-08 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం నిర్వహించారు. అందరూ ఒక్కచోట కలుసుకొని, యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు రోజంతా ఉత్సాహంగా గడిపారు. అనంతరం గురువులను సన్మానించారు.

జేఈఈ అడ్వాన్స్‌లో సీఈవో విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి, జూన్ 2 : జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సెంట్రల్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ తెలిపారు. ఐఐటీ ర్యాంకుల్లో షేక్ సుభాన్ ఆల్ ఇండియా 32,278 ర్యాంక్, ఎస్సీ కేటగిరీలో ఎస్ ఆదర్శ్ 3,285, కే రంజిత్ 3,438, జీ చరణ్ 4,346, డీ రాజేందర్ 5,414 ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రిపరేటరీ ర్యాంకుల్లో కే రామ్‌చరణ్ 296, సీహెచ్ సాయికుమార్ 311, ఎస్ వెంకటేశ్ 1952, బీ అంజిబాబు 4,790 సాధించినట్లు వెల్లడించారు. విద్యార్థులను ఎంజడ్‌వో అలివేలి మొబైల్ ద్వారా, ప్రిన్సిపాల్, లెక్చరర్లు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్ష

నస్పూర్, జూన్ 2 : మంచిర్యాల జిల్లాలో మంగళవారం నుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఈవో యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. 412 మంది పరీక్షలు రాయనున్నట్లు, ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించనున్నటుల తెలిపారు.

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్ సప్లిమెంటరీ పరీక్షలు

ఇంటర్ సైన్స్, వృత్తి విద్యా విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రాక్టికల్స్ పరీక్షలు 3 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే 9, 10వ తేదీల్లో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్స్, 11న ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ పరీక్ష, 12న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూసర్ పరీక్ష ఉంటుందని తెలిపారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

బెల్లంపల్లి, జూన్ 2 : మున్సిపాలిటీ పరిధి 11వ వార్డు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లైన్‌లో సీసీ రోడ్డు పనులకు సోమవారం పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్ శంకుస్థాపన చేశారు. 34 వార్డుల్లో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు రూ.1.11 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంచందర్, మాజీ కౌన్సిలర్లు శ్రీలత, రాజలింగు, ప్రభాకర్, సురేశ్, అఫ్సర్, నాయకులు బానేష్, శ్రీనివాస్, రమేశ్, ఖదీర్, సమ్మయ్య, రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు మేలు

నస్పూర్, జూన్ 2 : గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ అన్నారు. మంచిర్యాల కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో భాగంగా నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం కార్యక్రమంలో ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్‌రావు, వినోద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ నాణ్యమైన విత్తనాలను తక్కువ ధరకే అందజేయనున్నట్లు తెలిపారు. నోడల్ అధికారి ప్రవీణ్‌కుమార్, వ్యవసాయాధికారి కల్పన పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ

నెన్నెల, జూన్ 2 : పంటల సాగులో నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు కొద్ది మొత్తంలో విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వినోద్ హాజరయ్యారు. జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి కల్పన, ఏడీఏ సురేఖ, బెల్లంపల్లి కేవీకే శాస్త్రవేత్త నాగరాజు, మండల వ్యవసాయాధికారి సృజన, ఏఈవోలు రామచందర్, సంతోష్, మౌనిక, ప్రైనీ, విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు

తాండూర్, జూన్ 2 : కొత్తపల్లి రైతు వేదికలో మంగళవారం రైతులకు విత్తనాల కిట్లు పంపిణీ కార్యక్రమం ఉంటుందని మండల వ్యవసాయాధికారి సుష్మ తెలిపారు. ఎంపిక చేయబడిన రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతులకు అందించనున్నట్లు పేర్కొన్నారు.

కల్వాడలో భూమి పూజ

దహెగాం, జూన్ 2 : దహెగాం మండలం కల్వాడ గ్రామంలో భాగాల లక్ష్మికి ఇందిరమ్మ ఇల్లు మంజూరవగా, సోమవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు భూమి పూజ చేశారు. అర్హులందరికీ ఇండ్లు ఇప్పించేందుకు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోండ్ర తిరుపతిగౌడ్, వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్, నాయకులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్, జూన్ 2 : మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ విఠల్‌తో కలిసి ఎమెమల్యే ఇండ్లకు భూమి చేశారు. నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

అర్హులందరికీ ఇండ్లు

సీసీసీ నస్పూర్, జూన్ 2 : అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పేర్కొన్నారు. నస్పూర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో 1,193 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 3,098 మందికి ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ శివాజీ, మంచిర్యాల, నస్పూర్ తహసీల్దార్లు సంతోష్‌కుమార్, రఫతుల్లా, నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్కిళ్ల వేణు, నాయకులు పాల్గొన్నారు.

'క్షయ రహిత సమాజమే లక్ష్యం'

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూన్ 3 : క్షయ రహిత సమాజమే లక్ష్యంగా సిబ్బంది ముందుకు సాగాలని ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మండలంలోని అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఇంటన్సీఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి వైద్యుడు వెంకటేశ్‌తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో టీబీ నివారణకు సిబ్బంది పూర్తి స్థాయిలో ప్రయత్నం చేయాలని, క్షయ రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రతీ కేసును తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పవన్, ఎంపీహెచ్ఏ ఉద్దల్, అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రి, జూన్ 2 : సింగరేణి కార్మిక కుటుంబాల నిరుద్యోగులు, ప్రభావిత ప్రాంతాల యువకులు ఉచిత సోలార్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ సూచించారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో సోమవారం ఉచిత సోలార్ శిక్షణను ఆయన ప్రారంభించారు. శిక్షణ అనంతరం ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి దిశగా ముందుకెళ్లి, భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేశ్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జీఎంవీటీసీ మేనేజర్ శంకర్, అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, సోలార్ టెక్నీషియన్ ట్రైనర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం

సీసీసీ నస్పూర్, జూన్ 2 : రోజూ యోగా చేయడంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయని ఆయుష్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ పద్మజ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం నస్పూర్ పీహెచ్‌సీలో యోగాపై ఆశ కార్యకర్తలు, దవాఖాన సిబ్బందికి అవగాహన కల్పించారు. డాక్టర్ వెంకటేశ్, ఫార్మాసి